Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 139
సంచిక : 251
పేజీలు : 3
గురువారం, మే 28, 2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN



3లో

## పరిపాలన సామాన్య ప్రజల చెంతకు

# విద్యా సంవత్సరానికి గురుకులాలు సిద్ధం కావాలి

## -డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### -ప్రతి నెల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలి



**టి మీడియా, మే 27,ఖమ్మం:**రాబోయే విద్యా సంవత్సరానికి గురుకులాలు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టరేట్ లో బుధవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టీ విక్రమార్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సంబంధిత అధికారులతో కలిసి గురుకుల, సంక్షేమ వసతి విద్యాసంస్థలపై సమీక్షించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సంవత్సరం గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సీట్లు పూర్తిగా భర్తీ కాని రెసిడెన్షియల్ పాఠశాలలపై ప్రత్యేకంగా అధ్యయనం చేసి కారణాలు గుర్తించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని వసతి విద్యా సంస్థలు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని తెలిపారు. వేసవి కాలంలోనే అవసరమైన మరమ్మతులు, మౌళిక వసతుల పనులు పూర్తి చేయాలని సూచించారు.ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ ఛార్జీలు, మెనూ వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. ప్రతి గురుకుల విద్యాసంస్థకు ఒక జిల్లా అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారు ప్రతి నెల పాఠశాలలను సందర్శించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు రెగ్యులర్‌గా పాఠశాలలను సందర్శించి తనిఖీ నివేదికలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. వైద్యులు కూడా ప్రతి నెల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని తెలిపారు.అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాల పరిస్థితిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన మరమ్మతులు నిరంతరం చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో ఎన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయో, యంగ్ ఇండియా పాఠశాలలు పూర్తయ్యాక ఎన్ని తరలించవచ్చో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.ప్రాంతీయ సమన్వయకర్తలు వచ్చే 12 రోజుల్లో అన్ని పాఠశాలలను చెక్‌లిస్ట్ ప్రకారం పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరానికి పాఠ్యపుస్తకాలు, యూనిఫాం లు విద్యార్థులకు సకాలంలో అందించడాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు.విద్యపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, భారీగా నిధులు వెచ్చిస్తున్న నేపథ్యంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. సిబ్బంది జీతాలు, డైట్ ఛార్జీలు, అద్దెల చెల్లింపులు ప్రభుత్వం క్రమం తప్పకుండా చెల్లిస్తున్నదని తెలిపారు. మరమ్మతుల నిధులు కూడా విడుదల చేస్తున్న నేపథ్యంలో పనులు క్షేత్రస్థాయిలో వేగంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని



సూచించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పనుల బిల్లులు అధికంగా క్లియర్ చేసినట్లు తెలిపారు.

మిగతా 3లో

# గిరిజన గ్రామాల అభివృద్ధికి సమన్వయం కీలకం



## -జిల్లా కలెక్టర్ అంకిత్



**టి మీడియా, మే 27, భద్రాచలం:**జిల్లాలోని భద్రాచల, పినపాక నియోజకవర్గాలలో నెలకొన్న అటవీ, రెవెన్యూ భూ సమస్యలు, అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ అటవీ అనుమతులపై జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన భద్రాచలం ఐ టీ డి ఏ నందు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట రావు , పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు , జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, ఐటిడిఏ పీఓ రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భద్రాచలం, పినపాక నియోజకవర్గాలలో వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు అవసరమైన అటవీ అనుమతులు, భూసేకరణ, డీఎల్సీ అనుమతులు, పోడు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూలి జిల్లాలో అటవీ, రెవెన్యూ భూ సమస్యల పరిష్కారానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన అటవీ అనుమతులు, భూసేకరణ, డీఎల్సీ అనుమతులు వంటి అంశాలు ఎక్కువకాలం పెండింగ్‌లో ఉండకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి శాఖ అధికారి తమ పరిధిలోని సమస్యలను ప్రతినెల సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాల పనులు ఆలస్యం కాకుండా చూడాలని సూచించారు.వివిధ

మిగతా 3లో



# గాంధీ చౌక్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ



**-మహిళలకు ప్రజా ప్రభుత్వ కానుక**

**టీ మీడియా, మే 27,ఖమ్మం** :రాష్ట్రంలోని ప్రతి మహిళా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిలి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పలువురు ప్రముఖులులి కొనియాడారు . రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి సూచనల మేరకులి ఖమ్మం నగరంలో ఇందిరమ్మ చీరల పంపిణీ మరియు సభ కార్యక్రమంలి అత్యంత వైభవంగా జరిగింది . ?ఖమ్మం లోని గాంధీచౌక్ పరిధిలో గల ఉమెన్స్ కాలేజీ ప్రాంగణంలోలి బుధవారం ఈ చీరల పంపిణీ మరియు బహిరంగ సభ నిర్వహించారు . ఈ సభ కార్యక్రమానికి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ఖమ్మం త్రీ టౌన్ ఏరియా కోర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్‌లి అధ్యక్షత వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి ఖాదర్ బాబా , ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు , ఖమ్మం కార్పొరేషన్ డిసీసీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరిలి హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు అర్హులైన మహిళలకు ప్రజా ప్రభుత్వం తరపున ఇందిరమ్మ చీరలను కానుకగాలి అందజేశారు . మహిళల ఆర్థిక , సామాజిక శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ పథకం ద్వారా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి ప్రత్యేక చొరవతోలి ఖమ్మం లోని ప్రతి నిరుపేద మహిళకు ఈ కానుక అందుతోందన్నారులి . ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ మహిళల పక్షానే ఉంటుందనిలి తెలిపారు . ?ఈ పంపిణీ కార్యక్రమానికి మహిళలు , సామాన్య ప్రజలు , కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు నాయకులు భారీ సంఖ్యలో సకాలంలో విచ్చేసి విజయవంతం చేశారు . చీరలు అందుకున్న మహిళలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలులి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోసూరి ప్రసాద్ , పాలకుర్తి నాగేశ్వరరావు , ప్రధాన కార్యదర్శిలు గెల్లా కృష్ణవేణి , ఏలూరు శ్రీనివాసరావు , బాలిని శ్రీనివాసరావు , కల్వల శ్రీనివాసరావు , కోనేటి నారాయణ , సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ జాకీర్ , తోల్ల కుటుంబరావు , నగర కాంగ్రెస్ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ , డివిజన్ అధ్యక్షులు గూడెపు నాగరాజు , ఎస్కే రజ్జి , నాళం సతీష్ , నల్లపు శ్రీనివాస్ , సాదే శంకర్ , ధనాల వెంకటరమణ , వెన్న శ్రీధర్ బాబు పండు పాల్గొన్నారు.



## పేదలకు అందుబాటులో ప్రభుత్వ వైద్యం

**హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్**

**టీ మీడియా,మే27,సింగరేణి(కారేపల్లి):** పేద ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్ తెలిపారు.బుధవారం కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పీహెచ్‌సీలో ఉన్న సౌకర్యాలు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు గురించి మండల వైద్యాధికారి డాక్టర్ బి. సురేష్‌ను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీ అప్‌గ్రేడ్‌తో పాటు ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక విలేకరులు చేసిన విజ్ఞప్తిపై స్పందించిన హెల్త్ డైరెక్టర్, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతోందని తెలిపారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని, బయటకు వచ్చే సమయంలో ఎండ నుండి రక్షణ కలిగించే దుస్తులు ధరించాలని సూచించారు.పచ్చదనం తగ్గిపోవడం వల్లే రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతూ జీవజాతుల మనుగడకు ముప్పుగా మారుతోందన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడమే మానవ మనుగడకు మార్గమని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం భారీగా ఖర్చు చేస్తోందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత రాకుండా ముందుగానే ఇండెంట్ పంపించాలని వైద్యాధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో రామారావు, అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు నాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో వేణుమాధవ్, కారేపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ సురేష్, సూపర్వైజర్ సూర్యం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 'మహానాడు'..

**-తరలివచ్చిన కార్యకర్తలు**

**టీ.మీడియా,మే27,చింతూరు:**చింతూరు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు.చింతూరు మండల పార్టీ అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జ్ ఓ నర్సింహారావు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మహానాడు మహోత్సవానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి రికార్డు స్థాయిలో సుమారు 650 మందికి పైగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా తరలివచ్చారు.కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలకు డిజిటల్ పద్ధతిలో ఆన్‌లైన్ హాజరు నమోదు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన పెద్ద డిజిటల్ స్క్రీన్‌పై మహానాడు ఆన్‌లైన్ ప్రత్యక్ష ప్రసారాలను, అధినాయకత్వ ప్రసంగాలను నాయకులు, కార్యకర్తలు ఎంతో శ్రద్ధగా వీక్షించి, విన్నారు. కార్యకర్తల భారీ రాకతో ఆడిటోరియం ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది.కార్యక్రమంలో చింతూరు మాజీ మండల అధ్యక్షులు చింతూరు మండల ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు, వివిధ గ్రామాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జిలు,బూత్ ఇంచార్జిలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గాలివానతో గుడిసె పైకప్పు చిన్నాభిన్నం



**టి మీడియా, మే 27,కల్లూరు:** మండల పరిధిలోని రఘునాద గూడెం ఎస్సీ కాలనీలో నివసిస్తున్న తాళ్లూరు కనకయ్య--రేవతి దంపతుల ఇంటికి మంగళవారం అకాల గాలివాన తీవ్ర నష్టం కలిగించింది. తాటాకు కప్పుతో నిర్మించుకున్న వారి చిన్న గుడిసెపై బలమైన గాలి, దుమ్ము దాడి చేయడంతో పైకప్పు పూర్తిగా ధ్వంసమై,తాటాకులు అన్ని చెదిరిపోయాయి.ఉరుములు, మెరుపులతో కూడిన గాలివాన కారణంగా పైకప్పు ఒక్కసారిగా ఎగిరిపోవడంతో భయభ్రాంతులకు గురైన కుటుంబ సభ్యులు బిక్కుబిక్కుమంటూ బయటకు పరుగులు తీశారు.ఈ ఘటనతో వారు నివాసం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ కుక్క సుధారాణి దృష్టికి చరవాణి ద్వారా తీసుకెళ్లగా,ఆమె స్పందిస్తూ సమస్యను ఎమ్మార్వోకు తెలియజేసి అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## గోధుంవాగులో అక్రమ ఇసుక తవ్వకాలు

**- గోతిలో పడి రెండు దుక్కిటెద్దులు మృతి**

**టి మీడియా, మే 27,చుంచుపల్లి:** చుంచుపల్లి మండల పరిధిలోని పెనుబల్లి గ్రామ పంచాయతీ వద్ద గోధుం వాగులో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు సిద్ధల వెంకన్న ఎడ్లబండిపై ఇసుక తీసుకురావడానికి వాగులోకి వెళ్లగా, నీటితో నిండిపోయిన లోతైన గోతిని గుర్తించలేక బండి అదుపుతప్పి గోతిలో పడిపోయింది. ఈ ప్రమాదంలో రెండు దుక్కిటెద్దులు అక్కడికక్కడే మృతి చెందగా, రైతు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. స్థానికుల కథనం ప్రకారం.. గోధుంవాగులో నిత్యం ఎడ్లబండ్లపై అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతూనే ఉందని, అదే విధంగా నిరంతర ఇసుక తవ్వకాల వల్ల వాగులో ప్రమాదకర గోతులు ఏర్పడ్డాయని ఆరోపిస్తున్నారు. వాగులో నీటితో నిండిపోయిన ఈ గోతులు బయటకు కనిపించకపోవడంతో ప్రమాదాలకు కారణమవుతున్నాయని తెలిపారు.ప్రతిరోజూ గ్రామస్తులు, రైతులు వాగు దాటుతూ రాకపోకలు సాగిస్తుండగా, ఇలాంటి ప్రమాదకర గోతులు ఉండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. అధికారులకు అక్రమ ఇసుక తవ్వకాల విషయం తెలిసినా పట్టించుకోక పోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు మండిపడుతున్నారు. అక్రమ తవ్వకాలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, వాగు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసి ప్రమాదకర గోతులను పూడ్చివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.



## బక్రీద్ శుభాకాంక్షలు

**మాజీ ఎంపీ నామ**

**టి మీడియా, మే 27,ఖమ్మం:**త్యాగం, సేవా భావానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ పవిత్ర పండుగ సమాజంలో సోదరభావం, ప్రేమ, శాంతి సామరస్యాలను మరింత పెంపొందించాలని తెలిపారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన తెలిపారు. పేద ముస్లిం యువతుల వివాహాలకు షాదీ ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించిందన్నారు. విదేశీ విద్య పథకం ద్వారా ఉన్నత చదువులకు అవకాశాలు కల్పించడంతో పాటు మసీదులు, ఖబర్‌స్థాన్‌ల అభివృద్ధికి నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సమానత్వంతో జీవించేలా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసిందని నామ తెలిపారు. మత సామరస్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

# గ్రామదీపికల సమస్యల పరిష్కరించాలి



**టి మీడియా, మే 27, కొనిజర్ల:**గ్రామ అభివృద్ధిలో పాటుపడే గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న గ్రామీణ మహిళ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న మహిళలను చైతన్య వంతం చేసే డ్వాక్రా సంఘాల గ్రామ దీపిక ల సమస్యను పరిష్కరించాలని కోరుతూ గత ఆరు రోజుల నుంచి చేస్తున్న నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న దీక్ష శిబిరాన్ని కొనిజర్ల మండల కేంద్రంలో బుధవారం నాడు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ నాయకులు పాశం అప్పారావు సందర్శించి వారి సమ్మెకు సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా పాశం అప్పారావు మాట్లాడుతూ అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న గ్రామ దీపికల పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వైఖరిని అవలంబిస్తుందని వేతనాలు వేతనాలు పెంచకపోవడంతో పాటు శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని వారి యొక్క శ్రమ ని దోసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో వేలాదిమంది గ్రామదేపకులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆరు రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ ఇవ్వలేకపోవడం వారి శ్రమని గుర్తించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారి వేతనాలు పెంచాలని హెల్త్ పాలసీ అమలు చేయాలని సీనియార్టీ ప్రాతిపదికన సీసీలుగా ప్రమోషన్ ఇయ్యాలని హెచ్ఆర్సీ పాలసీని అమలు చేయాలని గౌరవ వేతనం కాకుండా వారికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని గ్రామ దీపికలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు గ్రామ దీపికల సమస్యలు పరిష్కరించేంతవరకు ఆ ఉద్యమానికి సిపిఎంఎల్ మాస్ లైన్ అండగా ఉంటదని సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాను ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ దీపికల మండల అధ్యక్షురాలు కే మాణిక్యం కార్యదర్శి కే ధనలక్ష్మి కోశాధికారి కే శివారని తో పాటుగా మండల ఈవోలు ఎం సైదులు వెంకటేశ్వర్లు బి అరుణ పి సుజాత బీ సులోచన జి లక్ష్మి పి పద్మ శిరీష తదితరులు పాల్గొన్నారు.

